

శ్రీ

తిరుపతి వెంకటేశ్వర కర్ణామృతము.

ఇది

శ్రీ విజయనగరవాస్తవ్యుండగు సోమయాజుల

సూరిదాసకవిచే రచియింపబడి

శ్రీ కొంతు జగన్నాథరాయని ప్రోత్సాహమున

తిరుపతి ప్రండకినిలయ ముద్రాక్షరశాలయందు ముద్రింపించి

ప్రచురింపబడియె.

1920.


మొదటికూర్పు 500 ప్రతులు.

ఓని వెల 0-4-0.

గ్రంథప్రోత్సాహకర్త-రాతుజగన్నాథరాయుడు.



గ్రంథకర్త సోమరాజుల-సూరిదాసకవి.





శ్రీ

తిరుపతి వెంకటేశ్వర కర్ణామృతము.

ఇది

శ్రీ విజయనగరవాస్తవ్యుండగు సోమయాజుల
సూరిదాసకవిచే రచియింపబడి

శ్రీ రాతఃజగన్నాధరాయని ప్రోత్సాహమున

తిరుపతి పుండరీకనిలయ ముద్రాక్షరశాలయందు ముద్రింపించి

ప్రచురింపబడియె.


1920.

మొదటికూర్పు 500 ప్రతులు.

దీనివెల 0-4-0.

శ్రీ

వెంకటేశ్వరాయనమః.



ఉపోద్ఘాతము.

సుజనులారా,

ఈ గ్రంథమున కేవలము భక్తిరసము నింపుచు నచ్చటచ్చట ప్రార్థనాపూర్వకముగా లోకవ్యవహారములును కలికాలమహిమలును శరీరతత్వమును భారత, భాగవత, రామాయణముల సత్కథలును భజనపరుల కుపయోగించునట్లు కొన్ని కృతులును దీన నమర్చబడి యుండుటచేత శతకముగా వ్రాయదలచి నూరు సీసపద్యములు వ్రాసి పిమ్మట మరికొన్ని వృత్తములు కీర్తనలు పెంపుచేసి వ్రాసి యమర్చుటవలన దీనికి శ్రీ తిరుపతి వెంకటేశ్వర కర్ణామృతమని నామమిడితిని. ఎందరో మహానుభావులని వచించునట్లుగ దీనికి మేరలేదు గాన సజ్జనులు భగవంతుని సచ్చరిత్రము గావున దోషముల త్యజించి, నిత్యము ప్రాతఃకాలమునందును సాయంసమయమునను భక్తిపూర్వకముగ పఠించుచుండెదరని ప్రార్థించుచున్నాను. ఈ పొత్తము శ్రీ రాజా-జగన్నాథరావుగారి ప్రోత్సాహముచేత రచింపబడి వారిచేతనే తిరుపతి శ్రీవెంకటేశ్వరసాన్నిధ్యమున నివేదింపబడినవి. వీరిజీవితచరిత్రము కూడ ముద్రింపబడి భగవంతునకు నివేదింపబడినది.

ఇట్లు విన్నవించు సుజనవిధేయుఁడు,

సోమయాజుల-సూరిదాసకవి విజయనగరము.

శ్రీ అలివేలుమంగాసమేత వెంకటరమణ పరబ్రహ్మణేనమః.

శ్రీ తిరుపతివెంకటేశ్వర కర్ణామృతము.

ఇష్టదేవతాప్రార్థనము.

ఉ॥ శ్రీయలివేలమంగసతి చిత్తసరోజమునందుభృంగమై । హాయి
గదూరితభ్రమము నందిభ్రమర్ణగోనిసోలిమత్తతన్ । కాయగ
లేకయాయనికి పావనమంచునుపవ్వళించునీ మాయనెరుంగ
జాలమిక మమ్మెటుప్రోచెదో వెంకటేశ్వరా॥

శా॥ లంకాపట్టణవీధికేగజలధిన్ లంఘించిధైర్యంబుతో । లంకన్
శోధనజేసిలంకిణినినిర్లక్ష్యంబుగాద్రుంచియా। వంకన్ సీతనిశాచ
రాంగనలతో। వాదించుచుండంగబల్ । పొంకంబొప్పగచెట్టు
నుండిదిగవే పుణ్యాత్మకాపావనీ॥

చ॥ హరహరపార్వతీశత్రిపు రాసురనాసపరాత్పరాధరా । మర
సురయుతకిన్నరసమాజప్రపూజితపాదపద్మకం। కరభవనాశయీా
శపష కంధరసుందరమన్మథాంతకా । పరగతినిచ్చిప్రోవునను
భక్తవశంకరశ్రీశుభంకరా॥

సీ॥ కాతువంశాంబుధి రాకాసుధాంశుడు శ్రీజగన్నాథుడు చె
ప్పెనిట్లు। పొత్తమువ్రాసిన ముందుగనేదాని ప్రకటనచేయిం
చి పైనమగుచు । తిరుపతిపురికేగి తీర్థంబులనుగాల్చి శ్రీవెంక
టేశ్వరు సేవలంది । కర్ణామృతమునాదు కథయానుజతచేసి
సన్నిధినర్పించి సంతసమున॥

గీ॥ బయలు వెడలుదమటనుండి భక్తిమెరయ।
సూరివర భూసురాగ్రణి సుజనహితుడ।
సహజకవితమిూరగ జరుగుఘనుడ।
సోమయాజులకులభూష సూరిదాస॥

చ॥ అనిననుజేరిపొత్తమిప్ప డందముచిల్కగభక్తియొల్కగ౯। పని
వడిగ్రాయుమంచునను పజ్జనుజేర్పియు హెచ్చరింపభ। క్తినిగొ
నిగ్రాసిబల్కితిని తేటతెనుంగునతెల్లమాగతి౯। ఘనుడగు
వెంకటేశ్వరుని గానముగావ్యసాహసించితి౯॥

ఉ॥ ధాత్రినితల్లిదండ్రులకు తప్పమరెవ్వరువేల్పులంచునత్। పాత్రత
వెంకటేశ్వరుని పావనలీలలువ్రాసిపొత్తము౯। మూత్రపురీష
ముల్గొనుచు మోసినతల్లికినాదుతండ్రికి౯। క్షేత్రములోన
నీకృతిని క్షేమముగానిడియప్పదీర్చితి౯॥

కవివంశావళి.

సీసమాలిక॥ సోమయాజులవంశ సూర్యప్రకాశాఖ్య పండితుడ
త్యంత భక్తుడతడు। పార్థివపూజను బరగుచునిత్యము
భూసురాగ్రణులతో పొందియుండు। నతనిజ్యేష్ఠతనయు
డలరుచుపురాణ, పండితుడనఖ్యాతి వడసిధరను। సో
మయాజులవంశ సోమశేఖరుడని ప్రజలెల్లముదమున
బల్కుచుండ। సత్కథల్ వినిపించి సరసతమిూరసి వా
గ్జాలమునప్రజల వశ్యపరచి। సతిసుతహితులతోస
ద్గృహస్థుడగుచు నంటియుంటకయుండినతివమిన్న। శ్రీ
సుభద్రాంబయు సేవలుసేయగ సుతలనుశ్రేష్ఠులౌ

సుతులవడసి। షష్టివత్సరములు సరిపుచ్చిదివికేగ సజ్జ
నులెల్లరు సన్నుతింప॥

గీ॥ నట్టినాతల్లిదండ్రుల కధికభక్తి।
మీరహత్తముకృతినిచ్చి మేలుగొంటి।
పుత్రికయుపుత్రుడునుపౌత్రి పొందిగొలువ।
సూరిదాసాఖ్యుడనునేను సుజనులార॥

శ్రీ గురుస్తుతి.

సీ॥ అజ్జాడగ్రామమం దగ్రజన్ములయింట నాదిభట్టకులాబ్ధి నవత
రించి। సంగీతసాహిత్య సకలవిద్యలయందు సహజపాండిత్యం
బు సభలనించి। సౌందర్యచాతుర్య శాలిద్రావిడ శాఖ
కంతకుకీర్తి జగతిబెంచి। విజయనగరమునన్ విద్యలభోజుడౌ
నానందగజపతి నాశ్రయించి॥

గీ॥ పండితోత్తముడనుపేరు పడసినాడు।
దేవదేవునిసత్కథల్ దెలపినాడు।
దాసనారాయణాఖ్యను దనరినాడు।
అట్టిమద్గురువుసుభక్తి నభినుతింతు॥

శ్రీ

వెంకటేశ్వరాయనమః



శ్రీ తిరుపతివెంకటేశ్వర కర్ణామృతము.

ప్రారంభము.

సీ॥ శ్రీగురుచరణముల్ సేవించిభక్తిని భూమిజావిభుపాద పూజ
జేసి । పార్వతీశ్వరుపాదపద్మముల్ మదినుంచి మారుతాత్మజు
నునే మరకగొల్చి । విఘ్నేశ్వరునిముందు వినుతించియుఁసల్వ
నాతిసరస్వతిన్ నమ్మియుంచి । జననీజనకులనుపనిపడిధ్యానించి
సూరిజనంబులస్తుతులొనర్చి॥

గీ॥ వినుడుపల్కెదతిరుపతి వెంకటేశ।
దేవుకర్ణామృతంబును దెలసినంత।
గణయతిప్రాసములెరుంగ గానబుధులు।

సీ॥ శ్రీయలివేల్మంగ చిత్తసరసిజభృంగ! పన్నగారితురంగ పాప
భంగ! వడ్డికాసులవాడ, వరములిచ్చెడిప్రోడ! యేడుకొండల
వాడ విలసుజ్ఞాడ! నీలనీరదవర్ణ నిఖిలజగత్పూర్ణ! కమలసం
భవుకన్న కడుపుబిన్న! శంఖగదాపద్మ చక్రాయుధము
లున్న నాల్గుచేతులయన్న నన్నుగన్న॥

గీ॥ తండ్రియిహసుఖంబులకయి తలచిచూస!
పశుచుప్రార్థింపలేపెటు భవవినాశ!
పరగతినిగోరిభజియింతు, పరమపురుష!
విమలగిరివాస, తిరుపతి, వెంకటేశ॥

సీ॥ తల్లిదండ్రులుదైవతములంచుదరిజేర నన్యాయముచ్చోట నమరి
యుండె! రాజాధిరాజుల రచ్చలకేగిన నన్యాయమచ్చట నలరి
యుండె! పరగబంధుజనాళి పజ్జకుబోయిన నన్యాయముద్దరినా
శ్రయించె! చెడిచెలికాండ్రనే జేరబోవుదనన్న నన్యాయమా
ప్రక్క నవతరించె॥

గీ॥ నికనెచ్చోటనుండుదు నిలనునేను!
నాల్గుప్రక్కలనిండె నన్యాయమికను!
నీదుశరణము వేడితి నిజముగాను!
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ అన్నదమ్ములటంచు మన్ననజేసిన దాయమివ్వనివెంట దరము
చుందు! రక్కసెల్లెండ్రంచు నాదరమునబోవ ధనవిహీనుడటం
చు తన్నుచుందు! రాలుబిడ్డలటంచు నక్కునజేర్చిన నదలునా

నెములంచు నమలుచుండ్రు। మేనమామలటంచు మేతకుబో
యిన ముండడాయనుచును మొట్టుచుందు॥

గీ॥ రింక నెవ్వరి జేరుదు నిపుడు నేను।
దిక్కు నీవొక్కరుడవని తెలసినాను।
నరులన్నపులనుబంధుల నమ్మబోను।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ పరనిందకాదాత్మప్రస్తుతియును కాదు జరుగుచున్నదినీవె
యెరుగవా॥ నొక్క। సూర్యచంద్రాదులగా జోడు నేత్రములచే జగ
మ్మెల్లనీక్షించు జాణవీవు। పిల్లికన్నులుమూసి పీల్చుచున్క్షీర
ముల్ జనుల్లెల్ల చూడ లేర నెడునట్లు। దేవుడెవ్వడటంచు కా
వరమును హాపుమంటిమి దుష్కృతులు లెస్సయుందు॥

గీ॥ నట్టినరుల కు బ్రోవనీకగు రుబిరుదు।
పతితపావను డనుకీర్తి పరగునీకు।
నిన్ను జేరకమరియెందు నీడ లేదు।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

చ॥ కరులును గుర్రముల్ పసులు గాకమనోహరకామినుల్ మాణుల్।
పురములుకోటలు-ధనముల్ పున్నెలకోటలు భూషణంబులుగా।
సురుచిరమైనభోజనము శోభ చెలంగెడు వస్తులుండనీ। చరణము
లేలగొల్వపలె చాలదె యుందురు వెంకటేశ్వరా॥

సీ॥ నిలువుదోపిడియగ నిన్నదోచగవలె నొకసరుకైనను నాయొంట
లేదు। పాలుపోసివేయుని యూరియాచనవలె నాయొద్దదమ్మిడీ

వగదు లేదు। కర్పూరచందన కాంచనాత్మతలచే పూజించుట కుకాను ప్రట్టుబోదు। కుసుమధామములమెడ గూర్చివేసెద నన్న। ధనముదాఖలుగాక దండ లేదు॥

గీ॥ విత్తమేమూలమయ్యెనీ విశ్వమునకు।
లచ్చి లేమినిపొత్తము నిచ్చినీకు।
సకలమర్యాదలనొనర్తు జనగబోకు।
విమలగిరివాస తిరుపతివెంకటేశ॥

సీ॥ ఆపదద్ధారకా యనిముద్దునీపేర కట్టినంతనెముప్పు కదలిపోదె। దీనశరణ్యానా దిక్కునీవేయంచు కొప్పొసంగినవ్యాధి కొరతవడదె। సర్వేశ్వరాయంచు సన్నుతిసల్పగ దారిద్ర్యదేవత తరలిపోదె। వెంకటేశ్వరయంచువేడినిన్ బిలువగ సంకటంబులువేగ సమసిపోవె॥

గీ॥ అన్నికల్యాణగుణములనెన్నలేను।
నన్నుబ్రోచిననీకెంతొవన్నెచెదునె।
అల్లపదవికిమించినిన్నడగబోను।
విమలగిరివాసతిరుపతివెంకటేశ॥

సీ॥ అడుగడుకుమద్దు లందింతుననియెంచ శక్తిచాలదునోట చదువులేదు। తేపతేపకునిన్ను దెలసిపాడెదనన్న సంగీతశాస్త్రిము సాగనీదు। మానసపూజలోమగ్నమయ్యెదనన్న కామక్రోధాదులగాల్చలేదు। దరిసెనమునుజేసి తరియింతుననియెంచ దాపుననుండియేతారసిలదు॥

గీ॥ ఇంక నేరీతిరియింతు నినకు లేశ
త్రోవగన్పించికావవే దురితనాశ।
నీమసద్భక్తినెమ్మది నిలుపుమిాశ।
విమలగిరివాసతిరుపతి వేంకటేశ॥

సీ॥ నిగమంబులనుసీవు నిండియుందువటంచు బలుకవింటినిగాని పఠనలేదు। ఆగమంబులనునీ వమరియుందువటంచు చెప్పఁటే గానివీ క్షింపలేదు। వరపురాణములునీ ప్రస్తుతించునటంచు వనుకొనుటేగాని యర్థమిాదు। శాస్త్రివాదులునిన్ను సభలనాడింతురట సామెతయేగాని చనుటలేదు॥

గీ॥ మాయసంసారమహిమను మరలదగిలి।
సల్పుచుంటినిచర్విత చర్వణంబు।
నెటులనాశముచేసెదో యిాదురాశ।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ జాతులందురుదాని శక్తితెలియరాదు కలికాలమహిమలో నెప్పబడియె। నీతియందురుగాని నివురుగప్పిననిప్పు తీరునమాప ము తేటపడదు। సత్యశౌచదయల జరగెకిపురుషులు మచ్చుకైనను లేక మాయమైరి। సద్భక్తవరులను సందియమేగాని నమ్మికమదిలోననాటదాయె॥

గీ॥ ఏమిచేయుదుదినములు నెగిరిపోయె।
నింక నేమాదునోయను శంకలాయె।
నిన్నుగానకకన్నులు నిలిచిపోయె।
విమలగిరివాస తిరుపతి వెం॥

ఉ॥ కానగరావునీవుధర గన్పడుచున్న విలోకచిత్రముల్ । గానసు
ఖంబుమానికడు కష్టములందగ నేలనీపద ధ్యానము జేసిసత్యము
ను దానమధర్మములూనియుందున జ్ఞానులపజ్జజేరనిక జచ్చు
చుపుట్టుచు వెంకటేశ్వరా॥

సీ॥ సద్గుణారాధనల్ సల్పితేలుదువన్న సామగ్రినాకెట్లు సాధ్యప
దును। నిర్గుణారాధనల్ నిల్పివేడుదనన్న నీరూపమెటుమదిన్
నిలుపగలను। దానధర్మములచే తరియింతుననినెంచ ధనము
సంపాదించి దాచలేను। సత్యవ్రతముబూని సాగిపోదమటన్న
నన్నృతవాదులమధ్య వణగినాను॥

గీ॥ భజనమేశరణనిపల్కు భక్తవరుల।
పల్కులనునమ్మిపాడెద పద్యవిధుల।
ముంచినను దేల్చిననునీవె ముందుగతుల।
విమలగిరివాస తిరుపతి వెం॥

జాతిధర్మమెరంగి సంచరింతునటన్న సహవాసదోషము చా
వనొట్టు। లోకధర్మమెరింగి లౌకికమునను్న లోకులేకాకు లై
కేకిటుదురు। వైదికవృత్తిని వంగియుందునటన్న భాగ్యములై
భార్యపట్టుపట్టు। నుద్యోగికడకడు నొదిగియుందునటన్న నాలి
నితేమని యతడుకోరు॥

గీ॥ ఇట్టివ్యవహారములజేర నిదుగొనొట్టు।
పెట్టుకొంటిసిబోయిన పిలిచితిట్టు।
మింకదరిజేర్చిప్రోవుమ దేలరట్టు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ సంగీతసాహిత్య శాస్త్రపురాణాది సద్విద్యలుజరుగు సభలు
లేవు। పరాణభాషనునేర్వ నూహించినట్టిచో సాము్మకోరని
బహుల్ చూడబోము। నిగమాగమంబులు నేర్చుకొందునటన్న
వానినేర్పగజాలు వారులేరు। వ్యవసాయమునుజేయ వాంఛ
కల్గినయెడ మాహక్కుభూములు మాకురావు॥

గీ॥ ఇట్లుమారెనులోకమి దింతలోనె।
మరియువిపరీతములుపుట్టు మాన్పనౌనె।
నీదుసత్కృప లేక నేనెగడగలనె।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ కవితచేతనుగల్గు గౌరమంతయు తొలగించితిని నేను దేబెవగు
చు। పని లేకనపలను ప్రస్తుతించితినాలు బిడ్డలకన్నము పెట్టకలది
యట్లు చేసితిగాక యధమాధములు కొందరన్యాయమునవస్తు
తు లపహరించి ఋణమునబడియొక్క తృణమైననీరెరి యెం
తటిపరసులో యెంచవలయు॥

గీ॥ నిన్నుపొగడకనీచుల నిలువబెట్టి।
వ్రాసితినికొన్ని తెలియక వరుసపెట్టి।
కావుమీతప్పులను నీదు కాళ్లుగట్టి।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ మాతృగర్భమునందు మసలితొమ్మిదినెలల్ సకలబాధలుపొంది
వెకలివచ్చి। ముఖముస్నీళ్లతడపు మొదలుగాతుదిదాక పడరాని
బన్నముల్ పడుచునొచ్చి। పొత్తిళ్లలోబడి పొరలుటకొన్నాళ్లు

కౌన్నాళ్లుతప్పటడ్గులను బెట్టు। నైదువత్సరములకు నక్షరా
భ్యాసినై దుడుకుటాజ్జలపోటు బడితియకట॥

గీ॥ పెండ్లియాడినదే మొదల్ పెచ్చరేగి।
కనులుగానకతిరిగితి గానభోగి।
శయనయికనై వరక్షించు దయకులోగి।
వమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ సచ్చితానందనీ సన్నిధిసేవలు చేయుచుండగనైన జెప్పవయ్య।
యమరవందితనీదు విమలచరిత్రముపాడుమంచనిన్నైన బలుక
వయ్య। నీభక్తవర్యులు నీపూజలనుజేయ కన్నులైననువిప్పి కన
గదయ్య। కమలనేత్రానీదు కరుణనుకోగంట చూడ్కులనై
నను జూడవయ్య॥

గీ॥ ఎండమావులుసంపదలేలయయ్య।
శాశ్వతానందపదవి నొసంగవయ్య।
నమ్మితినినిన్ను నిజమని నమ్ముమయ్య।
విమలగిరివాస తిరుపతి వెం॥

ఉ॥ కామముద్రుంచుమంచుపలు కావ్యములందురచించుచుందు
రా। కామముద్రుంచుసజ్జనులు గన్పకరిద్ధరనెంచిజూడగా। నీమ
ముచేసినాముమరి నీరజనేత్రులగూడమన్నయా।స్వాములకాట్లు
నీవెగను సందులదూరగ వెంకటేశ్వరా॥

సీ॥ నీకటాక్షములేక నిస్సారుంగగనౌన శూలికైననుతమ్మి చూలి
కైన। నీకటాక్షములేక నిన్నారుంగగనౌన మునులకైనను

మానధనులకైన। నీకటాక్షము లేక నిస్సారమంగగనౌను వాణి
కైననునీకు రాణికైన। నీకటాక్షము లేక నిస్సారమంగగనౌను
సురలకైననువహీం సురులకైన॥

గీ॥ తన్ను బట్టిన దుర్మార్గ తస్కరులను।
తరిమిసత్యముదయశాంతి ధర్మములను।
తవిలి మెలగెడిఘనులు నీ దయనుగాంద్రు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ ధనములేకున్నను ధరనుసౌఖ్యముసున్న తలిదండ్రులాలియుః
దలపరన్న। బంధుజనుల్ పరాభవముచేసెదరన్న। మ్యాతియె
సుఖమట్టి బ్రతుకుకన్న। ధనమురావలెనన్న దంభముసత్యము
దౌర్జన్యములుచేయు దక్కునన్న। కొన్నాళ్లునిలచితా కుడుచు
నే మోయన్న తరలిపోవలెజముతంతివిన్న॥

గీ॥ నాలుబిడ్డలుపశువులు నష్కధనము।
తొల్లితీరక నిల్చిన కల్లఋణము।
నిన్నుబొందక చెల్లను నిజమునిజము।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ నినునుతించుటకునై నిశ్చలతవలయు వాసననోటికా భాగ్యమేది
నినుస్మరించుటకునై నిశ్చలతవలయు చంచలమతికట్టి సౌఖ్య
మేది। నినుగనుగొనుకనుల్ నిల్చియుండగవలె తిరుగుపాపులకట్టి
తేకువేది। నినుదెలియంగ పాండిత్యంబుకావలె జ్ఞానహీనునకట్టి
కట్టి జ్ఞానమేది॥

గీ॥ ఎన్నెపాపములను జేసి యిలనుబుట్టి।
మరలజేయుచునుంటిని మానకెట్టి।
జన్మములనీయకే ప్రోవు జాలిపుట్టి।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ శ్రీనివాసానీదు చిద్విలాసముజూడ నాత్రముజనియించె నయ్య యిపుడు। వెంకటరమణనీ వేడుకలనుజూడ శాంతిగల్గెనుగాని గాంచుటెప్పుడు। నీలనీరదవర్ణ నీదరిజేరగ వాంచగల్గెనుగాని వత్తునెపుడు। పద్మలోచననీదు పదసేవసేయగ నాశపుట్టెపదము లందుటెపుడు॥

గీ॥ బాల్యమాదిగనీకూర్చి పాటుపడిన।
దీర్చవవు గాకకోర్కెలు దెలియనైన।
తుదకు దెలిసితిగావక వదలతగునె।
విమలగిరివాస, తిరుపతి, వెంకటేశ॥

సీ॥ శ్యామమోహనమోము చందమామనుమీర ముంగురుల్ నొసటపై ముద్దులూర। చల్లనిచూపులు షట్పంబులమీర గళముశంఖమువలె కళలుదేర। తులసిమాలికలచే వెలయువెన్నురమున సిరితాండవంబాడి నేదదేర। ఆజానుబాహువు లఖిల లోకములేల ముణుకులదాటుచు మురిసిజార॥

గీ॥ నాభికమలమునందున నలువపుట్టి।
పదమునింపాపుగరువము విడువగొట్టి।
గంగజనియించుపదములు గల్గినట్టి।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

చ॥ కవితను చెప్పవచ్చు ఘన కావ్యములన్ వరియించిసభ్యులన్ ।
భువిదనియింపవచ్చు కడు పూజలుచేయుచుబొట్లుదిద్దుచున్। పవ
నముబట్టవచ్చు పర భామలసొమ్ములనాసమానినీ। భవనముజే
రుమార్గమును బట్టుటసాధ్యము వెంకటేశ్వరా॥

సీ॥ కలియుగవైకుంఠ నిలయమిూతిరుపతి గాకున్న నీశక్తి గలదె
యెందు। వెంకటాచలశక్తి వినగ వ్రాయగనౌన ఫణిరాజుకల
మైన భ్రాంతిచెందు। నీగిరిరాజున కెన్ని యోనామము లన్నిటి
కిమహిమ లలరెనందు। గంగధారలుకడు ఘననామములనొప్పి
ప్రవహించికావించు ప్రజకువిందు॥

గీ॥ నామములపంక్తిధారల నీమములను।
వ్రాతునికమీద నాదగు భారమూను।
దేనికైననుసీదగు తిరిపెమూను।
విమలగిరివాసతిరుపతివెంకటేశ॥

సీ॥ కోరినకోర్కెలు కొనసాగుచుండుటన్ చింతామణియటంచు
చెలగుచుండె। జ్ఞానోదయంబౌట జ్ఞానాద్రియనినిండె తీర్థాచలం
బయ్యె తైర్థికులకు। పుష్కరశైలము పుష్కరిణులుగల్గ వృష
భాద్రియనుటకున్ వృషభుడుండె। నరసింహుడై దైత్యు నుర
మునుజీల్చుట నరసింహగిరియంచు నామమునె॥

గీ॥ అంజనాద్రి శ్రీహనుమంతు డవతరింప।
అలవరాహాద్రి హరివరాహాంమటనౌట।
నింకనున్న విపర్యాద నిహపరేశ।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ సిరిగూడి వేడ్కను శ్రీహరి క్రీడింప క్రీడాద్రియనుపేర కీర్తిచెందె। శ్రీనివాసునకును శేషుడనగయాట శేషాద్రియనుచును చెల గుచుండె। వైకుంఠమునుబాసి వసుధనుగరుడుడు నమరుచుం టనుగరుడాద్రియయ్యె। ననిమిషులందరు కనుగొనుకతమున కనకాచలంబని కాంతిమీరె।

గీ॥ అటులెవృషానందగిరి మొదలైనయట్టి।
పేర్లతో వెల్గునిలకల్ప భేదములను।
తెలియజాలుదునే నేను దీనపోష।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ దేహమస్థిరమని దెలిసి తెలియనట్లు మరవుజనించునో మాన్య చరిత। మలమూత్రములగుంట మనకేలయనిరోసి మరలగ్ర హింతునో మానివినుత। మాయసంసారము బాయుదునిక నంచు సవరణజేతునో సదయహృదయ। యాశాపిశాచము నవలద్రోలగ నెంతు దాహముతీరదు ధనముచేత॥

గీ॥ కలియుగంబుననిట్టిదా కనకచేల।
సత్యముగదోచిరోచదు స్వప్నలీల।
వేగదాటించుమికమమ్ము విభుఫలోల।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ పసిడికుండలతోడ పరగదేవళమొప్ప దర్శింపగలుగునో దావ వారి। శాంతస్వరూపనీ శ్యామలతనుకాంతి కనులవిందెప్పు డౌనో కరుణపూర। వెంకటరమణనీ వెంకటాచలగిరి నెక్కుచుది గుచుండ నిమ్ము శౌరి। సద్భక్తవరులునీ సన్నిధిబాడగ కలసిపా డగనిమ్ము కరుణమీర॥

గీ॥ నీకునాయెడసిజముగ నెనరుగలదొ।
లేదొ తెలియగతరియయ్యె లేవరాదొ।
దాపునుండియుదొరకవు తగవుకాదొ।
విమలగిరివాస తిరుపతి వెం॥

మ॥ నిజమేమో తెలియంగరాదుగనగన్ నిస్సారసంసారమే। నిజ
మంచున్ తలపోసిమోహమునతా నిర్మూలనంతావంతకున్। భజ
నానందమునొందిభక్తుడగుచున్ భావింపడా శ్రీహరిన్। నుజనుల్
పోయెసిత్రోవల్లెంతసకున్। చోద్యంబుగాదో చెడిన్॥

సీ॥ ఉద్యోగములనుండి నుత్తములైవారి నెరిగిమెలంగిన నరులు
లేరె। భవవార్ధిన్బడి పాటుపడుచునంటి యంటకతిరిగుజ
నాళిగనవె। నిస్సంగులై భువి నివురుగప్పినసిప్పు తీరునతిరిగెడి
తీరుసూవె। యేకపత్నీవ్రతంబేపూనుచుపతివ్రతలు లేకయుండిన
దారిపోవె॥

గీ॥ అనుచుమదికెంత దెల్పిన నాదుకోదు।
కుక్కవంటిదియీబుద్ధి కుదురు లేదు।
నీదుదయ లేకమాకిక నేర్పురాదు।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ నీమహిమనుగదా నెగడుచుండిరిజనుల్ భూపాలకులమంచు
భూమియందు। నీప్రజ్ఞచేగదా నీల్గుచుండిరిగొప్ప విద్వజ్జనుల
మంచు విశ్వమందు। నీదయచేకదా నేర్చుకొంటిరిచిత్ర వైచి
త్ర్యములుచేయు పనులుముందు। నీప్రాపుచేకదా నిశ్చలమతు
లైరి భవవార్ధిదాటుచు పరమమునులు॥

గీ॥ నీకటాక్షము లేకిక నిన్ను గాన।
జాలరెంతగ దెలసిన సగనులైన।
మాయతొలగించి బ్రోవవే మమ్మికైన।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ పచ్చనిచాయను లచ్చికన్నులబడ నక్రమంబులుసేయు ననగ బోను। విచ్చలవిడినొక్క మచ్చెకంటెనిజూడ పరకాంతిగానెంచి బాయలేను। ప్రభువులదరిజేరి ప్రజ్ఞకుకొండెముల్ చెప్పక మంచిని చెలగబోను। కలియుగమున నీవు కరుణనువెలసిన కను లారనీరూపు గాంచరాను॥

గీ॥ ఏమినుకానుంటినోధర నెరుగబోను।
ఘోరసంసారవార్ధిని గూలినాను।
తెరవుగన్పించి ప్రోవక తేలలేను।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ మిగులరోగములంటి వగలగుందుగనీదు శతకము మొదలిడ శక్తివచ్చె। పదిపద్యములువ్రాసి భక్తివానినినింప మరికొన్ని వ్రాయగ మనసువచ్చె। ముప్పదిపద్యముల్ ముగియనీపైనను రాగమత్యధికము కాగజొచ్చె। నెంతవర్ణించిన నిసుమంతయైతోచి కీర్తించుపేరాస కేకహెచ్చె।

గీ॥ జారపురుషునిమరిగిన చానబోలి।
విడువజాలకరుచిపుట్టె వేగజాలి।
పడియుకాపాడువంతల బారదోలి।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ కాళిదాసాదిసత్ కవులరీతినిత్రాయ కాళికాదేవిని గాంచ లేదు। పోతనామాత్యుని పోలికగాబల్క భారతినాకంట బడుట లేదు। సహజకవిశమీూర సాగిపోదమటన్న భోజనిరూపము భువినిరాదు। ప్రస్తుతకవులనే బతిమాలుదునటన్న నైకమత్య ము వారి కగునుచేదు॥

గీ॥ నీపదంబులపై భక్తి నిలిపినాను।
గణయతిప్రాసముల నేను కాయలేను।
నీచరిత్రనుతప్పెందు నిలువనౌను।
విమలగిరివాసతిరుపతి వెంకటేశ॥

ఉ॥ కల్లనిజంబుగాదలచి కాంక్షవహించి పరార్థమెల్లనుం। కొల్ల గొవంగజూతురిల కోవిదులై ననుకూడదందురా। తల్లికనుల్ప డంగనిక తాళుదురే ప్రజమాయజేయకే। పల్లవపాణులకు ధన ము పజ్జకుజేర్పకు వెంకటేశ్వరా॥

సీ॥ దశవేషములపూల దండనీమెడనిండ ధరియింపవయ్యనే దత్త పరతు। మత్స్యకూర్మవరాహ మనుజసింహాకృతి వామనరామ శ్రీ రామరామ। బౌద్ధకలికిరూప పదివేసములమాల వేయు టయేకాదు వేసపరతు। మత్స్యమైజలధిసో మకునివధించిన మొదలుగతుదిగాగ ముగియజేతు॥

గీ॥ కూర్మమైసురాసురులను కుదురుపరచి।
వరవరాహమై దితిసుతువధయొనర్చి।
మనుజసింహుడవై దైత్య తనయుగాచు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ అదితికన్యపుత్రులకు నవతరించితివయ్య వామనమూర్తివై బలిన
డంప। పరశురాముడవౌచు బలమునరాజుల పలుమారువధి
యించి ప్రబలినావు। శ్రీరామమూర్తినై సీతనుబాయుచు
బడరానిబన్నముల్ పడసినావు। వాల్మీకుడేయవి వర్ణింపవలె
గాక మాబోంట్ల తరమెర మావిలాస॥

గీ॥ జనకొంచెముదెల్పెద నవధరింపు।
పుత్రకామేష్టినిబోడము మొదలుతుదకు।
పట్టముంగట్టుకొన్నట్టి పరమకథను।
విమలగిరివాస తిరుపతి వెం॥

శ్రీమద్రామాయణము.

సీ॥ దశరథభూజాని తనయులవడయంగ పుత్రకామేష్టిని పూనిఋ
శ్య। శృంగునిబిలిపించి శిష్టమానులగూడి యాగము సేయగ
వంతమెచ్చి। పీతిహోత్రుడు దెచ్చి విమలపాయసమియ్య। దశ
రథుడందుచు తరుణులకును। పంచిబెట్టగవారు పాయసముభు
జించి పుత్రులవడసిరి భూపుడలర॥

గీ॥ భరతశత్రుఘ్నులను కైక పడతిగాంచె।
ననుజసౌమిత్రి వడసెను యానుమిత్ర,
పొసమితివినీవుకౌసల్య కడుపునందు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ రాబీజమునుబల్కరయమునసఘములు ముఖమువెల్వడిపోవు మొదలునుండి। మాబీజమునుబల్క మరలగజొరకుండ పెదవు లంతలుపులై బిగిసియుండు। నాకారణమునసీ కమరెనునామము శ్రీరాముడనిమని శ్రేష్ఠులనగ। సౌమిత్రిశేషుడు శంఖచక్రంబులు భరతశత్రుఘ్నులై ప్రక్కనమర॥

గీ॥ శ్రీయయోధ్యనుజన్మించి శీఘ్రముగను।
గాధిసుతునొద్దశస్త్రాస్త్రబోధవడసి।
తాటకినిద్రుంచి కౌశికుతపముగాచు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ పాషాణరూపమై పడతినహల్యలకు పదమునశాపము బాపినావు। కౌశికానుజులతో కరుణనుమిధిలకు వెడలియీశ్వరువిల్లు విరచినావు। జనకుడురంజల జనకజపెండ్లాడి తమ్ములపెండ్లిండ్లు దలచినావు। సౌమిత్రిభరతుడు శత్రుఘ్నులందిన కల్యాణశోభలగాంచినావు॥

గీ॥ పరశురామునిగరువము భంగపరచి।
తల్లిదండ్రులుతమ్ములు తరుణిసీత।
వెంటనడువనయోధ్యకు వెడలినట్టి।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ తండ్రిప్రేమనుసీకు దలచెపట్టముగట్ట మంధరబోధచే మగువకైక। వరములకోరెను ధరభరతునికీయ దశరధుగుండియల్ దడదడమన। నడవిని శ్రీరాముడటవిలోపదునాల్గు వత్సరమ్ములు

నిల్వవలయుననగ। దశరథభూజాని ధరణినిగూలెను తనయుని
సీతను దలచుకొనుచు॥

గీ॥ చర్యనంతయుగనిపెట్టి సరసజేరి।
తం్రిపదములకొదగుచు తల్లికైక।
సెలవునం నుచునడవికి జేరలేదె।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ జనకజాలక్ష్మణుల్ వినయముతోగొల్వ పర్ణశాలనుగట్టి పంచ
వటిని। మునమునసుండగ ముదితశూర్పణఖనిన్ కామించికో
రెను కావరమున। వలదనవినకున్న వనితశూర్పణఖను ముక్కు
చెవులుకోసి మొుండిజేసె। దరమినరక్కసి తరలిరావణునితో
జరగినవృత్తాంత సరణిదెల్పి। శీతనువర్ణించి చేకొనుమంచును
హెచ్చరించిదైత్యు డెదనుమెచ్చి॥

గీ॥ వేగమూరీచునిర్రైయో వెడలుమంచు।
బల్కమారీచుడయ్యెను పసిడియిర్రి।
దానిజనకజకోరినిన్ దరమలేదె।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ ఆశేసిదవ్వేగి హాలక్ష్మణాయంచు బడినజానకిగుండె బ్రవక్కల
గుచు। మరదిలక్ష్మణుబంపి మసలుచునుండగ తపసివేసమువేసి
దశముఖుండు। సీతపజ్ఞకుబోయి శివశివాయనినిల్చి బిక్షపెట్టు
మటంచు వేమనంత। ధరణిజశరుణించి తపసినిపూజించి బిక్షపె

గీ॥ తపసివేసముచాలించి దశవదనుడె।
యగుచునిలిచి నభయమున నవనిబడిన।
దైత్యుడా మెనుగొనిపోవ తల్లడిలవె।
విమలగిరివాసతిరుపతివెంకటేశ॥

సీ॥ అందంద వెదకుచు నాజటాయువునోట జనకజదుస్థితి వినుచునో రగి। మూర్ఛిలితెలివొంది మొదటనాపక్షికి మోక్షముదయ చేసి ముందుపడచి। హాసీతభూజాత హాజానకీయంచు నెలుగెత్తి యేడ్చుచు నెదుటనున్న ఋష్యమూకముజూచి యేడ్చుచునుం డంగ జనకజనగలట కనులబడుట॥

గీ॥ నరసిపేర్వేరదలచుచు నాపరాని।
దుఃఖనీరధిలోబడి దొర్లుచుండ।
లక్ష్మణుడునిన్ను జేయడె లాలనమ్ము।
విమలగిరివాస, తిరుపతి, వెంకటేశ॥

సీ॥ ఆసామ్ములన్నియు నచ్చటపడవైచి కిష్కింధదరిజేరి కించనుండ। మారుతిదయచేసి మన్నించిసుగ్రీవు చెల్మిచేయించిన శ్రీఘ్రముగను। బలశాలివాలిని పడగొట్టిపట్టము సుగ్రీవునకుగట్టి సూక్ష్మముగను। జనకజవెతికించుమనిపల్కసుగ్రీవు డట్లె చేసెదనంచు నతివకూడి॥

గీ॥ నిఖలభోగములందుచు నీదుసెలవు।
మరచియుండినకనిపెట్టి మరలననుజు।
బంపిసుగ్రీవుపిలిపించి పలికినట్టి।
విమలగిరివాస తిరుపతి

సీ॥ జనకజవెదకింప జాగేలచేసితి వనినంతసుగ్రీవు డదరిపడుచు। వానకాలముచేత మానితినిన్నాళ్లు వెతకింతునిప్రుడని వీరులైన। వానరులందరిఁ వరుసను పిలిపించి దశదిశలకునంపె తత్క్షణంబు। నీముద్రికనుగొని నీరధిదాటుచు మారుతిలంకను జేరి యచట॥

గీ। లంకిణినిజంపి వెదకుచు శంకలేక।
యెట్టకేలకశోకము గట్టుదెలిసి।
చేరమారుతినీదయ చిలుకకతన।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ ఆంజనేయుడశోక మంతయుశోధించి దనుజకాంతలలోన దన రుచున్న। జనకజం బరికించి చరణములనుబడి నీనామమహిమలు నిజముదెల్పి। ముద్రికనందించి ముదముననిల్చిన హనుమంతు నాసీత యాదరించి। పతినితో జెప్పుని జతిమాలహనుమంతు డామాజ్ఞ శిరమున నమరనిల్పి॥

గీ॥ ఆకటికినోర్వకఫలమ్ము లడగినంత।
నట్లగానుమని సెలవిచ్చె నమ్మసీత।
చిత్తమనిపోయెనీదగు సేవకుంతు।
విమలగిరివాస తిరుపతివెంకటేశ॥

సీ॥ ధరణిజసెలవంది తరుచరముఖ్యుండు వనమునఫలములు తిని యుతుదకు। నారామమునతరు లవనిపైబడవేసి నిర్మూలమొన రించె నెనరులేక। కావలిరక్కసుల్ కరకుశరములేయ వారల నందరి వాలమునకు। జుట్టినేలకుగొట్టి పొట్టలుజీల్చిన జచ్చిరివా రలుఁ చాలవుడు॥

గీ॥ పరుగునను బోయి రావణు పజ్జ నిలిచి।
జరిగినది దెల్పినతుని జనుమ మంతయు।
పరగునను బంపె నీదగు భక్తవరుండు।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ లక్ష సైన్యముతోడ నక్షకుమారకుం డరిగె హనుమంతుని నచట
జంప। తోరణ స్తంభము దానను హనుమంతుండు నక్షకుమా
రకుం డదరి చూచి। శరములసంధించి బిరబిరనేసిన నవి యున్నిక
పివరుం డనగ ద్రొక్కి। తరుపర్ణమున వాని ధరణిని బడగూల్చె
దశకంఠు డంతెల ధైర్యమెడల॥

గీ॥ చావు వార్తయొకడు దెల్ప చాలగినిసి।
జ్యేష్ఠసుతుడగు నా యింద్ర జిత్తు నంపె।
రావణుడు నీదు భక్తుని రాయుమంచు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ తండ్రి సెలవు పొంది తగు సైన్యములతోడ నింద్రజిత్తు వడిగ నేల
చలింప। నంజనీసుతుపైని నధికశరములేయ నుపసంహరిం
చుచు హుంకరించి। పర్వతములు తరుల్ వర్షము గురియింప మే
ఘనాధుండంత మేను నొచ్చి। బ్రహ్మాస్త్రమును వేయ వాయుసు
తుడు లొంగె శాపము చేతను శక్తినణచి॥

గీ॥ యట్టి హనుమంతు బంధించె నసురవరుడు।
తండ్రి పాలికి గొంపోవ తనయు మెచ్చె।
నీదు భక్తుల నెరుగరు నీరజాక్ష।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ గద్దెపైకూర్చుండి గద్దించుచుండిన పంక్తికంధరుజూచి పంత
గించి। వాయుసూనుడుతన వాలముపీఠము జేసికూర్చుండగా
రోసముదవి। దానవుడలుగుచు దూచరముఖ్యుని వచ్చినపనిచె
ప్పవలెనటంచు। బల్కినదనుజుతో పవమానసుతుడనె రామ
దూతనుసన్ను రాముడంపె॥

గీ॥ జనకజనుజూడవచ్చితి జనపులేక।
సీతకాదురనీకొక సీతువాచు।
బల్కెహనుమంతుడనీదు బలముకాదె।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ అవాక్కులకలగి యాదశగ్రీవుడు చంపుడీకోతిని చంపుడనగ।
నంతవిభీషణు డదినీతికాదని వారించివానరు వాలమునకు।
కోకలుచుట్టించి కొనదగ్నినంటించి విడిపించెవానరు వీరున
పుడు। నాలిపాచిచిప్పతో నతివేగమునబోయి లంకగాల్చెదనుజు
హాంకమణగ।

గీ॥ భక్తుడైనవిభీషణు భవనమొకటి।
తప్పలెక్కినవన్నియు తగులబెట్టి।
వాలమార్పగబోయెను వార్థికడకు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ వాయుసుతుండంత వాలముచల్లార్చి సీతమ్మదరికేగి సెలవుగడసి।
నీరధిలంఘించి నేప్పనసుగ్రీవు వనమునఫలములు దినుచు
నుండ। నీవిధమంతయు కావలివాండ్రేగి సుగ్రీవుతోదెల్ప శూ
రుడపుడు। కుపితుడై చనుదెంచి కోర్కెమైనరుదెంచు మారుతి
జూడగాంచి మన్ననలను॥

గీ॥ రా[illegible]కి గొంపోవ రమణిసీత।
[illegible]నులంకను గాల్చివిసము।
[illegible] తికౌగిట దీసినట్టి।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ [illegible] విభీషణుని పొంది వారిధిగట్టగ బయలువెడలి। వా[illegible]లు బరువైనకొండలు దెచ్చివేయగ నట దేలుచుటుల। జే[illegible] సుఖము సిక్కిపనకుకోట నల్లునిపైనుండు నాగచేత। వా[illegible]నతో వారిధిదాటుచు లంకనువడిజేరె శంక లేక॥

గీ॥ దు[illegible] మొనలిడిదనుజుల నురుముజేసి।
మేఘనాథాదిమోఘుల మృతులచేసి।
మూలబలమును మొదలంట నేలగలువు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ స్వల్పకాలముపోవ సైన్యమంతయుచావ దశముఖుడంతట తల్ల డిల్లి। కుంభకర్ణుని లేప కొందరనంపిన వారలురక్కసు వడిని జేరి। బలవంతముననేప బడలికదీరక కుంభకర్ణుడు లేచి కుపితు డగుచు। దశముఖుదరి జేరి తన్ను లేపినపని దెల్పుమనగనతడు దెలిపెనిట్లు॥

గీ॥ రాముడనునీచనరుడిట. రాక్షసులను।
తనయులను బంధులనుగొట్టె దనరుచుండె।
వానిజంపగబొమ్మని పంక్తిముఖుడు।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ వారించిసీత శక్తి వర్ణనచేసెను కుంభకర్ణుడపుడు కోర్కెపుట్టి! రాముడు శ్రీహరి రాక్షసాంతకుడయి పుట్టెనుమనకాయు పృథివియందు। మరిలక్ష్మిసీతగానె మనలనుతరియింప దయచేసియున్నది తపసివలెను। సీతనుగొంపోయి శ్రీరాముకర్పించు మాబల్కరావణు డలగిబల్కె॥

గీ॥ దురమునకుబోనియెడనిన్ను ద్రుంతుననగ।
కుంభకర్ణుడు వెడలెను కుపితుడగుచు।
నీదుహస్తముచేచావ నిశ్చయించి।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ కుపితుడైచనుదెంచు కుంభకర్ణునిజూచి బెదరికివానరుల్ భీతిగల్గి। రావణానుజుబిల్చి రామచంద్రుడడిగె నితనినామము పల్కు మిప్పుడనెడి। రామునితోనిట్లనె రాక్షసవీరుడు కుంభకర్ణుడితడు కుమతిగాడు। రావణుబాధచే రణమునకరుదెంచె నీచేతచావగ నీరజాక్ష॥

గీ॥ గాసచంపుమనంగను కరుణజూడి।
కుంభకర్ణునిశిరముల గూల్చిధరణి।
దశముఖునిరాకకై జూచు తండ్రివీవు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ అనుజుచావునువిని మనమునదుఃఖించి పంక్తికంధరుడప్పుడెపైనమగుచు। గురునిశుక్రాచార్యు గురుతుగాదర్శించి పాతాళహోమపు పద్ధతులను। గ్రహియించిసల్పెడి కారణమునువిని వెడలగవానర వీరులంతకు। జనిభంగపరచగ సల్పిరిచర్యలు

గీ॥ నంగదునిబంపి రావణు నతివనటకు। తోడితెచ్చినవానసతి దుఃఖ మునను। నీదుమహిమలవర్ణించి నీతిదెల్పె। విమలగిరివాస తి॥

సీ॥ మండోదరియునేడ్వ మఖముభంగమగుచు దశకంధరుడు లేచి తరుణికనియె। రాముడుశ్రీహరి భూమిజసిరియని తెలియకశత్రే లేదు దేబెనగుచు। శ్రీరామచంద్రుని చేతచావగనెంచి పో యెదనింటికి పొమ్మటంచు। సెలవొసంగియుబోయి నిలచెను దురమున సీతోడపోరగ నేర్పుమీర॥

గీ॥ కఠినశరములునేయుచు కడకువాని। పదిసిరంబులునేలను బడగ గొట్టి। వానితమ్మునకారాజ్య భారమిచ్చి విమలగిరివాస తి॥

సీ॥ సీతనుబిలిపించి పీతిహోత్రునివలన నిజమునుపరికించి నెనరు పుట్టి। కౌగిటజేర్చుచు కన్నులనానంద బాష్పముల్ప్రాలగ బల్కెనిట్లు। నినుదెలియకపోను నిఖలలోకములకు సాక్ష్యము కొరకిట్లు సల్పినాడ। కోపింపవలదని కోమలితోగూడి పుష్ప కమెక్కుచు పురముచేర॥

గీ॥ వాంఛపొడమియువానర వరులుకొలువ। దనుజులందరునీదగు దావుజేర। భరతు నడుమనుగలియుచు పురముజేరు వి॥ తి॥

సీ॥ శ్రీరామమూర్తినై సీతయుసౌమిత్రి భరతశత్రుఘ్నులు సరస నిలువ। కైకకుప్రణమిల్లి కౌసల్యసౌమిత్రి కాళ్లనుపడిలేచి కరు ణతోడ। పౌరులబంధుల పల్కరింపులొనర్చి గురునివశిష్ఠుని కోరికొల్చి। వానరదానవ మానవులెల్లరు పూనికతోతమ్ము పూజచేయ॥

గీ॥ నొప్పగను వెల్గుచుంటివ యోధ్యలోను। నీకు పట్టముగట్టగ నిర్ణ యించి। పురము శృంగారమును చేసి గురువరుండు। వి॥ తి॥ వెం॥

సీ॥ బంగారుగద్దియ పైని జానకియు నీవలరుచునుండగ నావశిష్ఠు। డప గంజికలశంబులందు నీర్లం దెచ్చి నీకు పట్టాభిషేకము నగడ జేసె। సౌమిత్రి ఛత్రము సరగున బట్టగ భరతశత్రుఘ్నులు భద్రము గను। చామరములు వేయ మారుతితనయుడు పదములు పట్టుచు భక్తి మెరయ॥

గీ॥ భూసురులు దీవనలొసంగి పొగడుచుండ। నప్సరోంగనలట నృత్యమాడి పాడ। నొప్పగను కట్టుకొంటివ యోధ్యపురము। వి॥ తి॥

సీ॥ రామాయణముతోడ రామావతారము ముగియించి శ్రీకృష్ణమూర్తినంతు। పరమభాగవతుడై బాల్యమునందున జేసిన క్రీడల జెప్పగలనె। సురలకభయమిచ్చి సుదతి దేవకివసు దేవుల కుదయించు తెన్ను మొదలు। కంసమర్దనమాది గలమిగుల్ కథలను సూక్ష్మముగానిందు జూపువాడ॥

గీ॥ రాముడవు నీవె శ్రీబలరాముడవును। కృష్ణుడవు నీవె శ్రీమహావిష్ణు వీవు। నీవు లేనిది లేదెందు నీరజాక్ష। వి॥ తి॥ వె॥

సీ॥ కలహప్రియుడు నారదు కంసు పాలికి బోయి కృష్ణుడు పుట్టినిగా కూల్చునతడు। దివిజుల మొరవిని దేవకి కడుపున బుట్టునను చుబల్కి పొట్టనిండ। వెడలె నారదముని వీణను మీటుచు కంసుడు భయమున కఠినుడగుచు। చెల్లెలిగా బావను చెరసాలలోనుంది పుట్టు పిల్లలనెల్ల మట్టిచేల్చ॥

గీ॥ నంతకృష్ణుడవై పుట్టి యాడపిల్ల। నచటబడవైచి వ్రేపల్లె నందు
జేర। నందుకూనవటంచునిక్ నాతులనరె। వి॥ తి॥

సీ॥ చెల్లెలు దేవకి చినుతనుగ కనని వినికంసుడటకేగి విఫలుడయ్యె।
దేవకిపుత్రికగా తెగటార్చ వలదవ వినక కంసుడు దాని విసరిన
దుక। గగనమునకుబోయి ఘనఘనధ్వనులను బల్కెనాకన్నియ
భయము లేక। గొల్లపల్లెనునిన్ను గూల్చెడి బాలుడు పుట్టెననుచు
బల్కి పొలతిచనియె॥

గీ॥ నంతకంసునిగుండెల నదరుపుట్ట। కృష్ణునెటులైన జంపగ కోర్కె
పుట్టె। గానిదొరకుదువేనీవు దానవారి। వి॥ తి॥

సీ॥ దేవుడవై నీవు దేవకీకివసు దేవునకుదయించి దివిజులలర।
తొట్లలోపవళించి తోయజాక్షులుపాడు జోలపాటలనెల్ల నాల
కించి। నిదురించు నెపమున నింతుకన్నులుమూసి పాటచాలిం
చివ పల్కరించి। నందయశోదల నందనుడనవారి పొత్తిళ్లలో
బడి పొరలినావు॥

గీ॥ అల్లరులుచేసిజోకొట్ట నణగియుండి। తల్లిచనుపాలకుమరల తగ
వుపెట్టి। చన్నుగుడుచుచునిదురించు సారసాక్ష। వి॥ తి॥

సీ॥ ఘలుఘల్లనికాళ్ల గజ్జలందెలుమ్రోయ ముజ్జగములమోయు
బొజ్జకదల। తప్పటడుగులతో తల్లిపాలికిబోయి బాయిపెట్టుమ
టంచు బట్టిలాగ। బూచిబూచియటంచు బుదిరింపబెదరక
బొజ్జనిండుగపాలు పోసికొంచు। బలరాముతోగూడి వాకిటనా
డుచు వన్నుతినుచుండు టన్నగాంచి॥

గీ॥ తల్లిపాలికిపరుగెత్తి తమ్ముడదిగో। మన్ను తినుచుండెననిబల్కు-
మగువనీదు। నోరుతెరచిన భువనముల్ నోటజూపు। వి॥ తి॥

సీ॥ తల్లియశోదమ్మ దరిపాలుద్రావక నల్లరిజేయుచు నాడుచుండ।
కంసునిపంపున కలుషాత్మురాలగు పూతనయనుపెను భూతమొ
కటి। కామరూపిణిగాన కాంతయైచనుదెంచి తల్లియొడిని
నుండు తనయుదీసి। విషముచేనించిన పెద్దపాలిండ్లను నీనోటి
కిచ్చియ్యనేర్పుగాను॥

గీ॥ పాలుద్రావుచురక్కసి ప్రాణములను। బీల్చిసంకశెవపూతన పెద్ద
కొండ। వలెనుధరబడె నీవోకబాలకుడవె. వి॥ తి॥

సీ॥ మందనునివసించి నందయశోదాది గోపులందరువిందు గుడు
చుచుండ। శకటాకృతినిమారి చనుదెంచిదనుజుడు వారలబా
ధింప బాలుడవయి। బండినికాలితో బడతన్నిచంపిన బాలు
యశోదమ్మ పట్టియెత్తి। చాలనలసితివని చనుపాలుకుడుపుచు
చక్కజేసెనుకుసల్ సమ్మదమున॥

గీ॥ మందనుండినయాదవ మాన్యులంత। భళిభళీయంచు నిన్గూర్చి
పలికిరపుడు। హాయిగాతల్లియుయ్యాల నలరుచున్న। వి॥ తి॥

సీ॥ తల్లియుయ్యాలలో దనరుచుండిననీవు పర్వతమునకన్న భారమైన।
నంతయశోదమ్మ యలసినిన్నుంధరబడవైచె భారముపట్టలేక।
భూమిపైనీవును పొరలుటపొడగాంచి సుడిగాలి దనుజుడు
చుట్టుముట్టి। మింటికిగొంపోవ మెల్లనకనిపట్టి సరగతృణావర్తు
చంపినావు॥

గీ॥ తనయుగానకదుఃఖంచు తల్లిజేరి। బుజ్జగించుచు కాగిట పొందు
గాను। జేరములగని రుక్మిణీ జీవితేశ। వి॥ తి॥

సీ॥ చేపువచ్చినపాలు చిందతనికిడుటకై తల్లి యశోదమ్మ తనయు
దీసి। పైతొడపై వేసి పాలునోటనుబెట్ట నావలించిననందు నఖి
లమైన। వారినిధుల్ దిశల్ వనపర్వతంబుల నేరులగాలిని
నినునిశశిని దహనునాకసమును తారలగ్రహముల భూమి
భూతములను పొలతిజూచి॥

గీ॥ కనులుమోడ్చినుజూడగ గలుగునవము। విధిపురందరశంకరుల్
వెరపుజెందు। యందురననేనుపొగడగానోపుదొనాకొ। వి॥ తి॥

సీ॥ బలరామకృష్ణుల బాలక్రీడల ప్రాయ దరమా శ్రీసూరి దాసు
లకును। గోపాలకులగూడి గోవుల వెనువెంట బలరాముడునునీవు
పయనమగుచు। జెప్పశక్యముగాని చేష్టలచేయుచు నానందవా
ర్ధిని నలరుచుండ। నిముజూడగావచ్చి యింటరంభాదులు నృత్య
గానములతో నిలిచివేడ॥

గీ॥ శత్రుగణములకెల్లను శక్తులాన। మానిజను లెండకుగా గొప్ప
మర్రినీడ। తెలిసి తెలియనియట్టులు తిరుగువాడ। వి॥ తి॥

సీ॥ దధినవనీతముల్ తరుచుగభక్షించి చోరుడనంగను మీరినావు।
గొల్లపడంతులవల్లరిజేయుచు తల్లివెన్కకుబోయి దాగినావు।
గొల్లకామినులు నీతల్లితో చెప్పగ కల్లలటంచును కసరినావు।
తల్లికోపించిన దయజూపుమంచును వినయముజూపుచు వే
డినావు॥

గీ॥ మరలపసుగ త్రికాంతల మానవములను। జెరుచుటకు సన్యా
చేష్టల జేసినావు। నిక్కమిది సేర్చి వ్రాసితి నీదువరుస। వి॥ తి॥

సీ॥ గోపాలకులనెల్ల గోవులగా జేసి గోవల్లభుడవంచు కుదిరినావు।
నేనురాజనుమీరు నీచసేవకులంచు పనులుచేయగవారిబంచి
నావు। ఇంటివారలమీర లిప్పుడనే చోరుడ ననిసామ్ములందుచు
నరగినావు। సూత్రధారుడనేను జూడవేసములుమీ రనుచు వా
రలతోడ నాడినావు॥

గీ॥ బంతులాటలనాడుచు బరగినావు। వేణునాదముపూరించి వెల
లినావు। జగములెల్లమనాశించు జాణవీవు। వి॥ తి॥

సీ॥ ఓపజాలక పోయి గోపికలందరు శ్రీకృష్ణచర్యలు చెప్పిరెల్లు। తల్లి
యశోదనీతనయుడుమాయిండ్ల జేసినచేష్టల జెప్పగలమె। కడ
వులలోపాలు పడుచులకునుబోసి తాత్రాగి భాండముల్ తన్ని
త్రోసె। నుట్టిమీదనుబెట్టు చట్టిపగులగొట్టి। వెన్నమీగడ
మెక్కి వెడలినాడు॥

గీ॥ ఇట్టులేమో మొరజెప్పిరి యింతులంత। వ్రాయశక్యము గావవివరు
సమీర। నీవుచేసినలీలలు నీకె తెలియు। వి॥ తి॥

సీ॥ త్రోవబోవు పడచుతో వెంటబడియేగి నగగూడవాయంచునవ్వి
నాడు। కొడుకులు లేరను గొల్లభామినికితా బుట్టెంతుననిరవ్వ
పెట్టినాడు। పేరుచెప్పుమటంచు చిన్నపడుచుకోర పెదవికరచి
పైట పెరికినాడు। చేడెజలకమాడు జాడకొకనిబెట్టి చెంతమె
ల్లగ జేరి చెరపినాడు॥

గీ॥ కొడుకు కాదమ్మ నీకుదుం దుడుకటంచు। గోపకాంతలు మొర్ర
లిడ గోపికేవి। మందహాసము చేసి నీచందమునకు। వి॥ తి॥

సీ॥ మగువ యశోదమ్మ మందహాసము చేయు గోపకల గ్రమ్మర గోల
గాగ। వినవమ్మ నీపట్టి పనులెన్నొ యున్నవి చనుబ్రవనొకతెకు
సైగ చేయు। నిందు చూలాలనే నిజమని వల్కిన నీచూలు మూ
లము నేన్ప్రమనియె। నిదురించుచుండు మా మదవతి జుట్టుకు
లేగతో కనుగట్టి లేపి త్రోలె॥

గీ॥ రాచబిడ్డనికిటీరు రవ్వతగునె। సిగ్గుబుట్టించు చర్యలు చేసెననిరె
యెన్ని చేసితి వూగాక యొరుగమయ్య। వి॥ తి॥

సీ॥ మగువయు మగడును మరచి నిద్రింపగ నడుమ తేలును బెట్టి
నవ్వుచుండు। భార్యభర్తలనడుమ పామును పడనైచి పకపకన
వ్వును బట్టలూడ। వ్రేపల్లెలో మేము కాపురములు చేయజాలమం
చును గోప సతులు పల్క। నచు బాయు టెరుగను నా చిన్ని కృ
ష్ణుడు రవ్వ చేయకుడంచు రమణి సతుల॥

గీ॥ బుజ్జగించు మపంపిన బొజ్జనిండ। పాలు ద్రాగుచు కడు బుద్ధిశాలి
వలెను। తల్లికడ నటియించిన తండ్రి నీవు। వి॥ తి॥

సీ॥ పరమపురుషునకన్న భామ యశోదమ్మ దధిభాండమును బెట్టి తర
చుచుండ। చిన్ని ముద్దులయన్న శ్రీకృష్ణయా వెన్న స్వీకరింపగ
తల్లి చెంత జేరి। బాయి పెట్టుమటంచు బట్టకవ్వము పంత తల్లియ
శోదమ్మ తనయు దీసి। యస్థాలిలోనికి యుందిచ్చ పాలిండ్లు పాలు
ద్రావుమనన్న బాలనీదు॥

గీ॥ బొజ్జఱిందకయుండుట పొంతిగాంచి। బాలునటకేంచిబోయెను
పనులుగల్గి। యంతనీవటుచేసితి వాగడంబు। ఏ॥ తి

సీ॥ గోపమ్మ వనుటయు గోపాలకృష్ణుడా దధిభాండ మునుకొట్టి
దక్కినంత। వెన్నమీగడజుర్రి వెడలగగోపమ్మ చనుదెంచిచూ
చియు తనయుడిట్లు। చేసిపోయెనటంచు చిత్తమునదలంచి చో
తునిజాడలజూడబోయి। రోటిపై పీటలు వాటముగనువేసి వెన్న
దొంగిలుచిన్ని యన్నజూచి।

గీ॥ దొరకెదొంగంచుబట్టగ నురుకగాను। గంతిపరుగిడసాగితి వంత
నీవు। వెంటబడుతల్లికిదొరకి వేడుకొన్న। ఏ॥ తి॥

సీ॥ వేడుచుండగనిబాలు వెరపించిరోటికి గట్టగత్రాడును కాంత
దెచ్చి। బొజ్జచుట్టునుజుట్టి బొడ్డునసందక వేరుత్రాడందిన వెలితి
యయ్యె। నంతకన్నను పెద్ద దౌత్రాడుతెచ్చిన నదికూడనారీతి
నందదయ్యె। నిల్లున్నిమోత్రాళ్ల నింతిదెచ్చినగాని। మొదటి
త్రాడంతయె మొత్తియుండ।

గీ॥ వలసటనుపొందితెరువెట్టు లనెడితల్లి। పైనికరుణించిబంధింప
బడితివీవు। ముజ్జగంబులుగల్గిన బొజ్జతోను। ఏ॥ తి॥

సీ॥ రోటికిబంధించి బోటిపనులకేగ రోటినీడ్చుచుబోయి నూటి
గాను। జోడుమద్దులనంటి నీడుచుకొనిపోవ మద్దులుధరగూలె
మహిచలించె। నటనలకూబరు డామణిగ్రీవుడు శాపవిముక్తులై
సర్వలోక। పాలకుడైనగో పాలబాలకునీదు పదములపైబడి
ప్రణుతిజేసి।

గీ॥ సెలవుపొందిచనిరితము నెలవులకును। నందగోపకులను దెంచి బంధనమును। విప్పినుతియింపనవ్వుచు వెలిడనట్టి॥ వి॥ తి॥

సీ॥ బకునివత్సాసురుం బరిమార్చి ధేనుకా సురునిమర్దనచేసి సురలుపొగడ। కాళియఫణిఫణా గ్రములతాండవమాడి నలువగర్వ ముద్రుంచి జలకమాడు। గోపికలవలువల్ గొనిపొన్న చెట్టెక్కి మురళివాయింపుచు మురియుచుండి। గొల్లభామినులచే గొనియాడబడివారి కోకలనొసగిన కొంటెవాడ॥

గీ॥ నవరసంబులకందని నల్లవాడ। వెన్నిజేసితివని వ్రాతు నెనక తోడ। మూడుకన్నులవేల్పైన జూడగలడె వి॥ తి॥

సీ॥ ఘోరాసురుల ద్రుంప గోపబాలుడవయి యవతరించితియశో దమ్మకిలను। బుట్టికొందరిగొట్టి పాలపురిూపుచునుండ కంసుకు కనిపెట్టి కాంత్షపుట్టి। చంపనుపాయము చక్కగనూహించి చావగనెంచితా సవనమనుచు। బలరామునిన్నును పిలువంగ నక్రూరు బంపించి పిలిపించె పటురయమున॥

గీ॥ పాలుపెరుగునుబట్టించి బయలువెడలి। మధురదరిజేరవచ్చియు మహిమలలర। నన్నగూడుమనుండిన వెన్నదొంగ। వి॥ తి॥

సీ॥ బలుడునీవరుదెంచి పట్టణమునవచ్చు త్రోవనురజకుని త్రుంచ్లి ణంచి। కుబ్జనుగనుగొని కుసుమచందనముల నాపెకుమాపుసు రూపుజేసి। నిన్నుగూడగవేడ క్రన్ననవచ్చెదనంచు నాయుధశాలకంతనేగి। కావలివాండ్రను కాలునిపురికంపి రాజగేహమునకు రాగనచట॥

గీ॥ కువలయాపీడమనియెడు కుంజరమ్ము। మూర్కొనగ చంపిమల్లుల మదమణంచి। మామకంసునిబరిమార్చు మాధవుండ। వి॥ తి॥

సీ॥ కంసునిబరిమార్చి కనుపారగన్నట్టి తల్లిదండ్రులజూడ తడవు చేసేగి। చెరవిడిపించియు చరణములనుబడు బలరామునిన్నును బట్టిదీసి। కౌగిటలో జేర్చి కరుణను దేవకి పాలిండ్లు చేపగ పాలుకుడిపి। వసుదేవుడును మిమ్ము బట్టిమోదముమీర నాలింగనము జేసె నమసలలర॥

గీ॥ న్వ్రగసేనునకా రాజ్య మొప్పగట్టి। కుబ్జకక్రూరునకుమది కోర్కె దీర్చి। హాయిగామధుర వెసలి తత్యుసీవు। వి॥ తి॥

సీ॥ భాగవతమిటుంచి భారతమిపు డెంచి పల్కెదనయిదారు పద్యములను। రాజసూయముజూడ రారాజు తమ్ములుగా బోయిమయుడొసగు మాయసభను। దుర్యోధనుడు చూచి దుస్సహానముబొంది పురమునకరుదెంచె పరిభవమున। శకునిమామను బిల్చి జరిగినకథ దెల్పి పాండవులనుపరాభవము చేయ॥

గీ॥ తెరవుగోరగ శకునియు దెల్పెనిట్లు। జూదమాడియు వారల సొమ్ములన్ని। గొనెదననెసీదుమహిమను గనగలేక। వి॥ తి॥

సీ॥ మామబోధనవిని మరిపాండుపుత్రుల బిలిపించె రారాజు ప్రియముగాను। వచ్చినవారల మెచ్చిజూదమ్మాడ బిలిచెనుధర్మజుకా తెరపు లేక। ధర్మరాజు శకుని ధైర్యముతో జూద మాడగయముసుతుం డోడనన్ని। తమ్ములనోడియు తదుపరి తానోడి ద్రౌపదినోడెను ధర్మరాజు॥

గీ॥ కౌరవేశ్వరుడంతట కాంక్షమీరి। ద్రౌపదినిబట్టితెమ్మని తమ్ము నంపె। నీదుచెల్లెలయెరుగక నెనరులేక। వి॥ తి॥

సీ॥ దుర్మార్గమునబోయి దుశ్శాసనుండంత పాంచాలినీడ్చుచు బట్టి తెచ్చి। సభనునిలువబెట్టి సభ్యులుగనుచుండ కోకలొలువసాగె కోపమునను। హాకృష్ణ హాకృష్ణ హాకృష్ణ యనికృష్ణ మొరబెట్టనక్షయ వరమొసగితి। వరయనీవరమున పరమపతివ్రత వలువనొలువవల్వ మొలుచుచుండ॥

గీ॥ విస్మయముబొందిసభవారు వెడలిరంత। నాంబికేయుకువర ములనతివకొసగె। నీదుకృపచేతపాండవుల్ నెగడుచుండ వి॥ తి॥

సీ॥ మరలదుర్యోధనుం డరసిపాండవులను బిలిపించి జూదము ప్రీతినాడి। ఓడించివారల నుండనియోగించె వనవాసమజ్ఞాత వాసమునను। పాండుకుమారులు పాంచాలితోకూడ వెడలిరి కురుపతి ప్రేరణమున। వనమునసత్కథల్ మునులచే వినుచును కాలమునడపించి కడకుమత్స్య॥

గీ॥ రాజ్యమేలెడివిరటుని రచ్చకేగి। కొలువనచ్చటనాప్వరు కుదిరినారు। నీదుభక్తులుచేయగ నీచసేవ వి॥ తి॥

సీ॥ పాంచాలిబట్టగభావించుకీచకు బరిమార్చెభీముడుభండనమున। నుత్తరగోగ్రహ ణోత్సాహకౌరవ వీరులదోలెను విజయుడచట। వత్సరముల్ తీర భండనమునకేగి దుశ్శాసనాదుల ద్రుళ్లణచి। ద్రోణకృపాచార్యదుర్యోధనాదుల భీష్మకర్ణశకుని వీరవరుల।

గీ॥ భండనమ్మునబరిమార్చి పాండుసుతుల। పట్టముగట్టిగా నిరతి
భద్రముగను। నీసహాయముచే కాదె నిరుపమాన। వి॥ తి॥

సీ॥ పాత్రములెన్నియో భువినివ్రాయగవచ్చు నిన్నుపోల్చగరాదు
నిక్కమిదియె। భారతమునమరి భాగవతమ్మున రామాయణ
మ్మున వ్రాయబడితి। నవవిధభక్తుల నడుపజాలకయున్న నొక
నైనలభియించు నుత్తములకు। వాదభేదములేక వర్ణించిరిభ
యించు సూరిజనులకెల్ల దారినీవు॥

గీ॥ గాఢబుద్ధితిపదములు గట్టిగాను। వదలనికనన్ను బ్రోవక వదల
నిన్ను। నిన్నుభజియింపుచుంటిని నిజముగాను। వి॥ తి॥

ఉ॥ నీరజనాభనన్నుభువి నీచులసేవలుజేయు। మంచిటు గూరిచి
నావదేమునిను గోరిభజించెడిభాగ్యమబ్బదే। దాటగనంగరా
దుపర దారధనాదులనాసపుర్వువే। సారిహృదబ్జమున్ గోరక
సాగెనడంపవె వెంకటేశ్వరా॥

సీ॥ చక్కనిమార్గము సాగుటకై యుండ సందులదూరుచు చావ
నేల। వేదాంతులమటంచు వెడగుమాటలనాడి తప్పుత్రోవను
బోవు దాసుడొకడు। ద్వైతమేగాక యద్వైతమేమనిట్టి ప్రబ
లుచునుండెడి భక్తుడొకడు। మరివిశిష్టాద్వైత మహిమముఖున
మంచు పోట్లాడువైష్ణవ పురుషుడొకడు॥

గీ॥ కలియుగంబున స్మరణచే గల్గుముక్తి। యనెడిపెద్దలమాటల నవ్వ
లబెట్టి। పెక్కుపోకళ్లుపోయిన చిక్కువీవు। వి॥ తి॥

సీ॥ చర్మమూసినమరి శల్యములుగలింప మాంసముహరియింప మ
హిమగల్గి జీవించిపసీవ సేవలుచేయుచు తరియించిరటమున్ను
ధన్యులగుచు నన్నగతప్రాణు లనగనుకలికాల మంత మేమో
యను వంతలంది తెన్నుగానక యేడ్చు దీనులకై కల్కి మూర్తి
వై రావేల ముద్దుకృష్ణ॥

గీ॥ ధనమునాసించిన రక్తుల్ ధరలుపెంచ దోపిడులనుచేయించు
దొరలునించ ప్రజలుహీనమునొందుచు పరితపించ వి। తి।

ఉ॥ పాపముపున్నెమిట్టులని పండితవర్యులుదారిజూపినన్ గోపము
నాదుచిత్తమున దోసము లేమొనరించితో తొలిన్ కోపము
లోభముల్ మదము గొబ్బుననన్నిటులాశ్రయించెనా పాప
పై విన్నుజేరినను బాయవఘంబులు వెంకటేశ్వరా॥

సీ॥ గంజిత్రాగుచునైన కడతేరుదమటన్న నుప్పుగల్లునకెంతోము
ప్పువచ్చె కాషాయవస్త్రముల్ గట్టుకొందుమటన్న పీమపూలున
కెంతో సెలుహెచ్చె దేశాలవెంబడి తిరుగబోవుదుమన్న పో
గబండికెంతెమో పొగరుహెచ్చె నాలిచేష్టలుమాన్ప నడలకిం
తుమటన్న పోలీసువారిచే పోట్లువచ్చె॥

గీ॥ నెట్లుజీవింతుమోగాక నెరుకపడదు త్రోవగన్పించకావక త్రో
యతగదు దీక్షవహియింపనాకోర్కె తీరగలదు వి॥ తి।

సీ॥ నారికేళపాక మూరకమువిరించి గ్రోలనియ్యనునీకు కుడువశిశు
గూఢపదంబుల గూర్చి బావినిన్ను జారబడనియ్యను సుజన
రక్ష కదళీఫలంబుల ఘనపాకముల్ దీసి ద్రాక్షపాకముల్ ...

దానగలిపి। కట్నమిచ్చెదనాడు కన్యనుగానినన్ను ధన్యునిజేయు
వె తప్పులనక॥

సీ॥ తెలివిలేకే దేవుడయనన్ను దేలిసినాను। వ్రాయలేనోటుయున
నిన్ను వ్రాసినాను। శాస్త్రవాదములతో మరి చాలలేను। వి॥ తి॥

ఉ॥ మానవజన్మమెత్తినను మానసికగొల్పుటసుల్లభంబునా। మానవ
ముగా ప్రమాదయును మున్ననలంగానివిద్ధమంచునో। దానవగ
ర్వసంహారయు దాగనుణ్యాగమానసుందరా। పూనికపారావి
ర్భావమున పూజలుచేయుద వెంకటేశ్వరా॥

సీ॥ యజ్ఞాదిక్రతువుల కధనసేవించు ప్రస్తావముల్ పలుకవి
వని। దానధర్మములచే ధరిత్రీరవిరాజి వానుబంధములు
నరచినాము। సగుణాదిగుణముల శాస్త్రముల్ తెలిపిన సరకుచే
[illegible] జరపినాము। నిజమైనభక్తిని నీవుంచునవిపల్కు
భక్తులపల్కుల రక్తిగానము॥

గీ॥ తప్పులెన్నగనీకడ దారగలమె। దయనుబ్రోవవు మేమెట్లు
తారసిల్లమె। విష్ణులీలలదెలియుచు వేడగలమె। వి॥ తి॥

సీ॥ కలికాలప్రజలకు కరుణశూన్యమటంచు వారలచెల్మినే వదలి
నాను। భూపులతో పొందు పులిచెల్మియని దూరదేశములను
చేరినాను। బంధుమిత్రులునకు భార్యాసుతాదుల పైనినమ్మిక
వీడనాను। దేహమస్థిరమని తెల్పెడిసత్కథల్ వినయము
తోడదగ కే వేడినాను॥

గీ॥ పాలముంచిన నీళ్లను ముంచినను నీదె భారమటంచును నిలిచి
నాను! బ్రోవ వేమనుకొనిన్ను పొగడలేను। వి॥ శి॥

ఉ॥ నేరములెన్నొ చేసితిని నేరక పాని వలంప నేలరయా। శ్రీ దయా
[illegible]మని చాలగ నమ్మితి నన్ను [illegible]। నేటి [illegible]
నెప్పుడు [illegible] దోసములల్। గోంగ [illegible] కోపము
[illegible]॥

[illegible] చేసితి [illegible] చేసితిగొన్ని చెబిత
గుచు! నబల్కుచున్న [illegible] సాక్ష్యములియ్యవే
[illegible]! [illegible] చేసినయఘ
[illegible] పతితపావనుడని పల్కుటచేనిను బట్టితిపద
ములు [illegible]॥

గీ॥ ఇహసుఖంబులకోరి [illegible] తరి
లుపరకు! మరిపుట్టించి పాయుకు మరలనన్ను। వి॥ శి॥

సీ॥ [illegible] దోస
మేమి! పగనైన వగనైన [illegible] నిన్ను స్మరించుచే
సీకు [illegible]। [illegible] చేసిన [illegible] గొల్చిన భేదమునీకున్న
సాదు [illegible] భాగ్యము సంపద బలము రూపము గల్గి భక్తిలేక
న్నను బల్కపిల్లు॥

గీ॥ ఎంతకరుణాబ్ధి [illegible] జేమివలను। మంచిమానస మొసగిన
[illegible] దానినైన నీకిచ్చు దారి లేము! వి॥ శి॥

చ॥ సనకసనందనాదిముని సత్తములై సనుసీదుమర్మముల్ కనుగొన
లేరనగ కాలినఖంబుకుబోలనేర్తునే విషయముసత్యవా
క్యమును వీడనిభక్తియుగల్గిసజ్జనుల్ పనివడిగొల్చుచుండినను
బల్కవుగా మరి వెంకటేశ్వరా॥

సీ॥ సృష్టివైచిత్ర్యముల్ చూడగభయమొందె జన్మరాహిత్యము
సలుపవయ్యా! కనుకష్టములబడి కలుములుగడించిన దానసౌఖ్య
మదేమొ దలపవయ్యా! భోజనమాడగ భువిగలభోగముల్
దుఃఖముచేగాక దొరకవయ్యా! వంతలబడితుది సంతసపడియెడి
వారలతో నేనుజేరనయ్యా॥

గీ॥ చేపలున్ జెల్లలున్ చెట్లుచీమలాది! జన్మములనెన్నిపొందితో
సహజముగను! మరలరోయకుమానన్ను బురదలోను! వి॥ తి॥

సీ॥ ప్రత్యక్షముగనీవు బయలుపడకయున్న కలనైనగన్పడి కదలు
మయ్యా! కనులారనినుజూడ ననులునీకుండిన మరినైనసలతము
మసలవయ్యా! భాగ్యసంపదలిచ్చి పాలింపకున్నను భక్తుడననినో
టబల్కవయ్యా! నీసేవలకునేను నిరసనమైనను భక్తులసేవకు
బంపుమయ్యా॥

గీ॥ నిన్నుమెప్పించుపనులునే నేరనయ్యా! త్రోవగన్పర్చుగురువులు
దోపరయ్యా! వెర్రిపట్టునుబట్టితి విడువనయ్యా! వి॥ తి॥

శా॥ రామామారశరీరదేవసదయా రాజీవపత్రాక్షమో! పారా
వారగభీరనీరకరుణా పారీణహేమాధవా! సారాసారవిచార

మానివినుతా శాంతస్వరూపానసూ। శ్రీరంజిల్లగబ్రోవవయ్య
దయతో శ్రీవెంకటాద్రీశ్వరా॥

సీ॥ గజరాజుప్రహ్లాద ఘనభక్తులట్టుల దీక్షవహించినిక దెలియ
లేను। నారదతుంబుర చారణులట్టుల గానముచేనిన్ను గాంచ
లేను। సిబిబలిప్రముఖుల నీతలవలెఘన దానములఁజేసి దా
టలేను। కాళిదాసాదిసత్ కవులలీరవమంచి కబ్బములసంగనే
కవినిగాను॥

గీ॥ మానవుఁజ్ఞానహీనుడ మన్ననలను। నన్నుబ్రోచుటయేకీర్తి
నమ్మనలెను। వెయ్యిమాటలికేలనిక విడువబోను। వి॥ తి॥

సీ॥ శతపద్యములువ్రాసి శతకమర్పించితిఁ గణయతిప్రాసముల్ గణ
నలేక। నీమహిమలన్నియు నేర్చివ్రాయంగనే బాలుడభక్తిని
వ్రాసినాడ। కౌతుజగన్నాధ రాయుడుమరిసత్య మాంబయు
పాత్రము నాధరించి। నీకుసమర్పింప నిర్ణయించుమనిబల్క వ్రా
సితి నెట్టిటో వరుసలేక॥

గీ॥ గావకరుణించిగొనుదీని కమలనేత్ర। బ్రోవుమీదంపతులకొక్క
పుత్రునిచ్చి। సూరిదాసునకీయుము సుగతిసుమతి। వి॥ తి॥

మత్తకోకిల॥ సోమయాజికులాబ్ధిభూవణ సుభద్రాంబమనోహర। శో
మశేఖరసద్గుణాకర సూరిజనసుతభూసుర। నీమముగ
నేనిచ్చుసత్కృతి నీమనంబుననుంచర। కామితార్థము
లిచ్చినీదగు కన్నపుత్రునిగావర॥

గీ॥ సోమయాజులకులమున సోమశేఖ। రాఖ్యునకునుబ్బమాంబకు
నవనిబుట్టి సత్కథల్ వ్రాయబూనితి సాహసమున। సూరిదా
సాఖ్యుడనునేను సుజనులార॥

కం॥ మంగళము వెంకటేశ్వర। మంగళ మలివేలమంగ మానసచోర।
మంగళము సద్విచార। మంగళహారతులనందు మానగ ధీరా॥

ఇది శ్రీ విజయనగర మహారాజాస్థాన నాట్యాలయ కవీశ్వరుం డగు సోమయాజుల సూరిదాసకవిచే రచింపబడిన శ్రీ తిరుపతి వెంకటేశ్వర కర్ణామృతము సర్వము సంపూర్ణము. శ్రీశ్రీశ్రీ



తిరుపతి వెంకటేశ్వర కృతులు.

సింధూరా రాగము ఆదితాళము.

ప॥ భజో భజో భజో భజోరే। హే మానస ॥భ॥

అ॥ భజన శేయకను భవభయములు మది బాయు టెటులనో మనస। సుజనజీవనుం డగు శ్రీలోలుని। సుమతిమీరగను గొలుచుచుండవే। భ॥

చ॥ హరిహరవిధిపురందరు లైనను। యోగిజనాలే విధిని। పరమభాగవతు లైనను సంతత పదయుగ సెగిరె। పరమపదమునకు భ॥

శ్రీయలివేలమంగ। చిత్తవనభృంగుగా శ్రీ తిరుపతిపురవాసుగా మా యనుబడు సూరిదాసు నిబ్రోచిన వాన్యచరితు శ్రీ వెంకటేశ్వరుని భ॥

నాధనామక్రియ। త్రిశ్రగతి.

ప॥ యాదవకులభూషణ నవనీతచోరుడ॥

అ॥ పాదమేలరారా చిన్నిబాలకృష్ణుడా ॥యా॥

చ॥ వెన్నకొంగ। సన్నుతాంగ। వేడుకొంటిరా। కన్నతండ్రికాంక్ష

మాని। కరుణజూడరా ॥యా॥ మారజనక మారుబలుక। వేరసుందరా।
గోరుకొంటి రారమ్మంటి। కోపమేలరా ॥యా॥ తిరుపతిపురవాస యీశ।
దీనపోషక। శరణుశరణు వెంకటేశ। సర్వనాయక ॥యా॥ ధరనుసోమ
యాజులసూరి। దాసపోషక। తరమెనిన్ను పొగడందుదయనాపై లేక ॥యా॥

కాఫీరాగము। చతురస్యగతి.

ప॥ రాజలలామా రార్రా రామా। రణరంగభీమ ॥రా॥

అ॥ రాజితకోమలగాత్రా। కమలనేత్రా। రావణమద సంహారణా।
రఘుకులపావనా। రాజీవాసను జనక। జనక। జనక। మునుపక ॥రా॥

చ॥ శ్రీజానకిప్రాణేశా యీశా। క్షేమంకరవరధీరా। యీజగమంత
యునీ। వేలుటగనిసేనీ। పూజలుచేగాని। నేజయముంద। నేరముకుండ।
శ్రీగోవింద। రక్షింప। సిక్షింప నీవేనీవే। నిక్కంబికనిటు ॥రా॥ తిరుపతిపు
రవర వేంకటరమణా। దీనావనమృదుగాత్రా। కరుణనుగొనుచేకొ। శరణము
వేసితిని। దరశనమిడుదవని। కరివరపోషా। ఘనదశవేషా। సురగణభూషా।
పరమేశ। భవనాశ। దేవా। బ్రోవా। రావా। బిరబిర ॥రా॥ శ్రీసుందరకా
రా। సుకుమార। సురవర। సునిపర। సుభాంగసుజనహిత। సుమతీ। సుగతీ।
సోమయాజుల। సూరిదాస। పోషణ। సూగుణభూషణఘనమన ॥రా॥

యదుకులకాంభోజి। చతురస్యగతి.

ప॥ సదయ। హృదయ। సమయమిదేనయ్యా। ముదమునననన్ను బ్రోవ।
ముద్దుబాలకృష్ణయ్యా ॥స॥ గోపిక। నాయక। గోపగించవోకిక। నీపదధ్యానం
బొసగి। నేర్పునవన్నేలక ॥స॥ వందన। మాదున। వాసుదేవనందన। యిం
దిరరమణాగో। విందభక్తచందన ॥స॥ కరుణా। భరణా। కరిరాజపాలన।
శరణనివేడినను। దరిజేర్చవేమిర ॥స॥ తిరుపతి। పురపతి। వరశ్రీవెంకటచల

పతి। కరుణాకర శ్రీ వేంకటరమణా। గావుమననుసమ్మతి ॥స॥ రావణా। వంర ణా। రఘుకులపావన। గావరావసూరిదాస। కవిమనోరంజనా ॥న॥

కాఫీ। త్రిశగతి.

ప॥ వేంకటాద్రివాస। హే వినుతవాగ్విలాస। సంకటములుదీర్చి బ్రోవు సానుమనోల్లాస ॥వెం॥ ఏడుకొండలవాడ। నిన్నేమనందు క్రీడ। జోడు లేనివాడ। నీజాడతెలియుటేడ ॥వెం॥ ఈశ శ్రీనివాస। గానకళావిలాస। వాసవాదిసకలదేవ వందితజగదీశ ॥వెం॥ తిరుపతిపురధీశ। దివ్య మంగళవేష। ధరవరసోమరాజులసూరి। దాసహృదయభూషా ॥వెం॥

బేహాగ్। త్రిశగతి.

ప॥ శ్రీ వేంకటరమణ। సంకటహరణ। వెతలబాపవేల శ్రీ ॥వెం॥

అ॥ పంకజనేత్ర। శుభచరిత్ర। పన్నగారివాహన। పరమపురుష। శ్రీనివాస। భవవినాశ। సుజనపోష ॥వెం॥ మారజనక। మారుబలుక। వేర వేంకటేశ్వర। నీరజాక్ష। విశాలవక్ష। నీవేరక్ష। కుజనశిక్ష ॥వెం॥ సోమరాజులవంశ్యుడైన। సూరిదాసపోషణా। శ్యామలాంగ। దురితభంగ। కస్తూరిరంగ కరుణాంతరంగ ॥వెం॥

హిందూస్తాని తోడి। చతురస్యగతి.

ప॥ దశరథరాజకుమార। రఘువీరా ॥ద॥

అ॥ దశముఖమర్దన। దానవభంజన। పశుపతినుతఘన। పంకజలోచన ॥ద॥

చ॥ తపసిజన్నమునుగావవేగమల। తాటకినిలబడకొట్టి। సివవిల్లుతునియతైనట్టి। వార్తనువిని జనకుడువినయముగాతన। ఘనకన్యనొసగ। గొనినవాడవుర ॥ద॥ తలితండ్రులచే శలవువడసి వరతపసివేషములు దాల్చి। సీతమతిమ్ముండరిచేర్చి। ఘోరదనుజులనుబట్టిజీల్చి। యాబలులగు ఖరదూషణులనుగూల్చిన। బలశాలివనుచు। బలిసూలిఖినిను ॥ద॥ దీనజనావనదిక్కు లేదనుచు। ధ్యానించినవినవేర। సీతనయునివాలెనన్నే

శావన। చతురస్యగతి.

లర శ్రీవరయనుమానింపకరారా। పరయినకు లేశ్వరత్యంతదయాకర। ధన్యచరితసూరి। దాసుని బ్రోవర 'ద॥

రామా। రఘువంశజలార్ణవసోమ। రాజీవదళేణ ॥రా॥ రమా మనోహర। రక్కసమదహ[illegible] రమ్యానమ్మితినువ్వాసుందర ॥రా॥ సూ రా। సురవందితసుకుమారా। కరుణాకరగావదేరా నాకేరము లెన్న కురా। నారదనుతసీదరి జేర్చమునను। సారరహిత సంసారము బాపర। ॥రా॥ నీపాదంబుల ప్రాపు జేరితిని నాపాపంబులు బాపుముర। శావా దరహేశాంతజ। నీదాపునవుంటి విదరుమకుర। కోపమేలరా కోర్కెలు దీర్చ నీపజ్జనునేనిలచితిర। నీ భజనను నే। శాయనురా। వేలనురఘువీరా। గోపాలుడనిసగోతితిర। ఆపద బాప్రము నీర। నీపాలైతిని నిజమో రఘురామా ॥రా॥ శ్రీ। వాణీశ। గిరీశ। సురేశ। గణేశనుత। భాసురాంగ। శ్రీవెంకటరమణా। వాసిగ శ్రీసూరిదాసునిగావర ॥రా॥

ధన్యాసి। ఆది.

ప॥ జయ జయ తిరుపతిపురవాస। జయ జయ జయ శ్రీతపోషా।

అ॥ జయ జయ జయ జయకౌస్తుభమణిభూషా। జయ జయ జయ। సన్నుతదశవేషా ॥జ॥ మి॥ భయవిదూరపాపహరకేశవ। పద్మనాభదామోదరకృష్ణా। జయమునిూర వరములొసగి బ్రోవవు। న్యాయమార శ్రీ వెంకటరమణా ॥జ॥ చ॥ శ్రీవెంకటచలపతినాకేగతి। జూపెద వ్రాయిక సుమతి। భావించితినా వాడవు నీవని। పాలించుమునను సమ్మతి। మి॥ చేవ లేదసూరిదాసకవినిక। బ్రోవ జాదనీచేతగానియెడ। గావుమనుచుయలివేలమంగలో। కరుణమీరనావినము దెల్పుముర ॥జ॥

మంగళహారతి। నుంట। అట.

దశరథనందన। దానవభంజన। పశుపతినుతఘన। పరమపా

వన। దశవేషధారుడ। తామరసాక్షుడ। దశముఖహరుడ। తంద్రినా పాద॥ మంగళం మంగళం। శ్రీవెంకటేశ ॥మం॥ మారజనకసుకు। మూర సుందరకార। సారసారవి। చారవిహారా। మేరునగసమధీ। రమందర ధర। నారదాదిముని। జనోద్ధారా ॥మం॥ తిరుపతిపురవాస। దీనజన పోష। పరమపావనయీశ। పాపవినాస। ధరనుసోమయాజులసూరిదా సుని। దరిజేర్చిబ్రోచిన। దాతాలక్ష్మీశ। మంగళం మంగళం। శ్రీవెంక టేశమంగళం మంగళం॥

మంగళహారతి.

మంగళహారతులివ్వరె। మంగళమూర్తికిపొంగుచును। అంగనా మణులందరును। రంగుగహరిసంగతులంచెలంగుచువర్ణించుచును ॥మం॥ మారకోటిసుందరునాకు। సారసారవిచారునకు। మేరునగసమధీరునకు। నారీగణులారా తుంబురనారదాదివినుతునకు ॥మం॥ దశరధతనయు నకు। దశముఖమదసంహారునకు। దాసజనపరిపాలునకు। పశుపతివిను తునకు। పంకజాక్షులారమీరు ॥మం॥ సారసదళనేత్రునకు। సాధుజన మనోల్లాసునకు। సూరిదాసవినుతునకు। సూరిజనావనునకు। సుందరాం గులారమీరు ॥మంగళ॥

జోలపాట.

జోలపాడెదకౌశికసుభక్తలోల। ఆలకించవదేలబాలగోపాల ॥జో జో॥ కమలలోచనసీదుకనుతెర్రబారె। సమయమనిసఖులునీసన్నిధిని జేరె। అమరగణములుజయజయశబ్దములనుగోరె। విమలచారితరాత్రివేళ బ హుమీరె ॥జోజో॥ హంసతూలికతల్పమందుశయనించి। హాయిగాని ద్రించుమాటచాలించి। కంసమర్దనసీదుకరుణజూపించి। సంశయించకప రమసౌఖ్యములమించి ॥జోజో॥ నారదతుంబురులనాట్యంబులణగె। శారదవీణెతోసత్యపురికరిగె। తిరుగనుపదిరెండు ఘంటలవిరామాగె। సూరిదాసునిజోలస్తుతులు ధరచెలగె ॥జోజో॥